కాంగ్రెస్ ప్రభుత్వం త్వరగా విచారణ చేపట్టి మా లాంటి పేద వారికి డబుల్ బెడ్‌రూం ఇళ్లను కేటాయించాలి. అద్దె కట్టలేకపోతున్నం. పిల్లల చదువుకూ ఇబ్బంది పడుతున్నాం. విచారణ పేరుతో కాలయాపన చేయకుండా ఆదుకోండి.

- రామంజపురం మమత, లబ్ధిదారురాలు, నందిగామ

బకాయిల భారం

(5వ పేజీ తరువాయి)

ఆర్థిక ఇబ్బందులు మరింత పెరిగాయి. వసూలైన పన్నులు కూడా పాత బకాయిలు చెల్లించడానికి కూడా సరిపోవడం లేదు. ఖజానా ఖాళీ కావడంతో దాదాపు అన్ని గ్రామ పంచాయతీలు నిధులకు కటకటలాడుతున్నాయి.

రూ. 100 కోట్లకు పైగా..

ఉమ్మడి జిల్లాలో దాదాపు రూ. 100 కోట్ల వరకు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. వికారాబాద్ జిల్లాలో గత సర్పంచ్‌ల హయాంలో జరిగిన పనులకు సంబంధించిన బిల్లులు రూ.37 కోట్ల వరకు ఉన్నాయి. అలాగే రంగారెడ్డి జిల్లాలో రూ.35 కోట్లు , మేడ్చల్ జిల్లాలో రూ.8 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి. ఇవికాక ట్రాక్టర్ల ఈఎంఐలు రూ. కోట్లలో పెండింగ్‌లో ఉన్నాయి. పంచాయతీలే స్వయంగా పారిశుధ్య పనులు చేపట్టేందుకు గతం ప్రభుత్వం రుణాల మీద ట్రాక్టర్లు అందచేసింది. ప్రతి నెలా ఈఎంఐల రూపంలో ఈ రుణాలను బ్యాంకులకు చెల్లించే విధంగా ఏర్పాట్లు చేసింది. అయితే ఈ ట్రాక్టర్లకు సంబంధించిన ఈఎంఐలు సక్రమంగా చెల్లించకపోవడంతో బకాయిలు పేరుకుపోయాయి. ఉమ్మడి జిల్లాలో దాదాపు రూ. 15 కోట్ల వరకు ట్రాక్టర్ల బకాయిలు ఉన్నాయి. అలాగే డీజిల్ బిల్లులకు సంబంధించిన బకాయిలు కూడా రూ. కోట్లలో పెండింగ్‌లు ఉన్నాయి. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ కూడా సరిగా నిధులు జమచేయకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు తీవ్ర ఆటంకం కలుగుతోంది. దీంతో గ్రామాల్లో పారిశుధ్య కార్మికుల జీతాలు, బోర్లు, విద్యుత్ దీపాలు, పంచాయతీ కార్యాలయాల నిర్వహణతో పాటు ఇతర మరమ్మతు పనులకు అవసరమైన నిధులు అందుబాటులో లేవు.

ఒక్కో పంచాయతీలో రూ.లక్షల్లో బకాయిలు

ఉమ్మడి జిల్లాలో పాలనాకాలం ముగిసే సమయానికి సర్పంచ్‌లు ఎడాపెడా పనులు చేపట్టి పంచాయతీలను అప్పుల ఊబిలోకి నెట్టేశారు. కొత్త ప్రభుత్వం వచ్చిన తరువాత గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులు నిలిపివేసింది. దీంతో ప్రస్తుతం పారిశుధ్య సిబ్బంది జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొంది. అలాగే మరమ్మతు పనులు కూడా జరగడం లేదు. ప్రత్యేకాధికారుల పాలనలోకి వచ్చి దాదాపు 10నెలలు అవుతున్నా పంచాయతీల్లో సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తరగడం లేదు. పాత బకాయిలు రూ. లక్షల్లో పేరుకుపోవడమే దీనికి కారణం. ఒక్కో గ్రామ పంచాయతీలో రూ. లక్ష నుంచి 5లక్షల వరకు బకాయిలు ఉండడం గమనార్హం. కొన్ని చోట్ల రూ.10లక్షలకుపైగానే బకాయిలు ఉన్నాయి. నగర శివార్లలోని కొన్ని గ్రామాల్లో రూ. 20లక్షల వరకు బకాయిలు ఉండడం గమనార్హం. దీంతో గ్రామాల్లో అత్యవసర పనులకు నిధులు కొరత ఏర్పడుతోంది. కొన్ని సందర్భాల్లో గ్రామ కార్యదర్శులు అత్యవసర పనుల కోసం నిధులు సర్దుబాటు చేస్తున్నారు.

రేవంత్‌రెడ్డికి మల్‌రెడ్డి శుభాకాంక్షలు



శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

ఇబ్రహీంపట్నం, నవంబరు 8(ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని శుక్రవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద సీఎంను కలిసి పండ్లబుట్టను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

కుటుంబ సర్వేలో సైబర్ మోసాలకు అవకాశం



నారాయణరెడ్డి, జిల్లా ఎస్పీ

వికారాబాద్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కుటుంబ సర్వే చేస్తున్నామని ఫ్రాడ్ లింక్స్ పంపిస్తున్న సైబర్ నేరగాళ్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ లింక్ క్లిక్‌చేస్తే వారి ఖాతాల్లో ఉన్న డబ్బులు మాయం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మరి కొందరు కుటుంబ సర్వే ఓటీపీ వస్తుంది చెప్పండి అంటూ ఫోన్ చేసి అడుగుతుంటారన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

అధ్యాపకుడు శ్రావణ్ కుమార్‌కు డాక్టరేట్



డాక్టరేట్ పొందిన శ్రావణ్‌కుమార్

ఘట్‌కేసర్, నవంబరు8 (ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగూడ నల్ల నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు జి.శ్రావణ్ కుమార్ డాక్టరేట్‌ను సాధించారు. క్లౌడ్ పరికరాల కోసం మెరుగుపరిచిన చిపర్ టెక్స్ పాలసీ అట్రిబ్యూట్ - ఆధారిత ఎన్‌క్రిప్షన్‌పై ప్రొఫెసర్ డాక్టర్ ఎకృష్ణ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఐటీ ఆర్‌వీఆర్, జేసీ ఇంజనీరింగ్ కళాశాల పర్యవేక్షణలో జరిపిన పరిశోధనలకు గాను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వారు డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. శ్రావణ్ కుమార్‌ను కళాశాల డైరెక్టర్ సీవీ కృష్ణారెడ్డి, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ కె.రామేశ్వరయ్య అభినందించారు.

ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

అటవీ పర్యావరణ శాఖ ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్



సమావేశంలో మాట్లాడుతూన్న అహ్మద్ నదీమ్

హైదరాబాద్ సిటీ, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): తప్పులు లేని ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని రాష్ట్ర అటవీ పర్యావరణశాఖ ముఖ్య కార్యదర్శి, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల ఓటరు జాబితా పరిశీలకులు అహ్మద్ నదీమ్ అన్నారు. శుక్రవారం సాయంత్రం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఓటరు జాబితా తయారీపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అహ్మద్ నదీమ్ మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా ఎన్ని కల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ముసాయిదా విడు దల చేశారన్నారు. ఆ జాబితాలో తప్పుల సవరణకు అవకాశం కల్పించారని, శని, ఆదివారాల్లో ప్రత్యేక క్యాంపెయిన్ ఉందన్నారు. డిసెంబర్ 24న క్లెయిమ్ అండ్ అబ్జెక్షన్ పరిష్కరిస్తారని ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జనవరి 1న తుదిజాబితా ప్రకటించి, జనవరి 6న విడుదల చేస్తార న్నారు. అపోహలు లేకుండా ఓటరు జాబితా తయారీలో పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. జనవరి 1, 2025 తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారా యణరెడ్డి, అడిషనల్ కమిషనర్ అలివేలు మంగతాయారు, నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, చార్మినార్ ఎమ్మెల్యే జుల్ఫికర్‌అలీ, మాజీ మంత్రి మర్రి శశిధర్‌రెడ్డి, అజయ్ కుమార్, నాయకులు రాజేష్‌కుమార్, నంద కుమార్ మమ్మద్ సొహెల్, శ్రీనివాస్, ఖాజా మొయినుద్దీన్, కొల్లూరు పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న నార్కోటిక్ డీసీపీ సీతారామ్, కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

మాదకద్రవ్యాల మాఫియాతో జాగ్రత్త

మేడ్చల్ టౌన్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మాదక ద్రవ్యాల మాఫియాతో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ నార్కోటిక్ డీసీపీ సీతారామ్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు శుక్రవారం నార్కోటిక్ అధికారులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీసీపీ సీతారామ్ మాట్లాడుతూ.. కళాశాల ప్రాంగణంలో ఎవరైనా వ్యక్తులు మత్తు పదార్థాలు విక్రయిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎవరైనా విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలైతే వారిని తోటి విద్యార్థులు సముదాయించి వాటికి దూరంగా ఉంచాలన్నారు. మాదక ద్రవ్యాలు విక్రయించే వారి ఆటకట్టించడానికి విద్యార్థులు పోలీసులకు సహకరించాలని కోరారు. అదేవిధంగా సమాజంలో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి విద్యార్థులు తమవంతు బాధ్యతగా కృషి చేయాలన్నారు. లైంగికదాడులు, సైబర్‌నేరాలు, ట్రాఫిక్ నిబంధనల పట్ల పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జోన్ అడిషనల్ డీసీపీ పురుషోత్తం, ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి, నార్కోటిక్ ఏసీపీలు హరీశ్‌చంద్ర, సుబ్బరామిరెడ్డి, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో అన్ని రకాల వైద్యసేవలు అందించాలి



మాట్లాడుతున్న జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరవన

వికారాబాద్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆస్పత్రిలో అన్ని రకాల వైద్యసేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటరవన అన్నారు. ప్రోగ్రాం అధికారులు, డిప్యూటీ డీఎంహెచ్‌వోలు, పీహెచ్‌సీల వైద్యాధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీహెచ్‌సీ వైద్యాధికారుల పనితీరు ఆధారంగానే అన్ని రకాల జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు సాధ్యమన్నారు. వైద్యాధికారులలుందరూ సమయ పాలన పాటించి విధులు హాజరు కావాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు, మాత శిశు సంరక్షణ సేవలు, కీటక జనిత వ్యాధులైన డెంగీ, మలేరియా నివారణ, కుష్టు మలేరియా, హెచ్ఐవీ వంటి అంటు వ్యాధుల నివారణ, నియంత్రణ నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి వ్యాధుల నివారణ కొరకు నిరంతరం స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగించాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే సిజేరియన్ ఆపరేషన్‌లను చేయాలని సూచించారు. పీహెచ్‌సీల్లో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. స్లాబ్ లీకేజీలు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి త్వరలో నిధులు విడుదల చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ జీవరాజు, డాక్టర్ రవీంద్రయాదవ్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ నేహా, డాక్టర్ నిరోషా, డిప్యూటీ డెమో శ్రీనివాసులు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగ మల్లేశ్వర రావు,ఆఫీస్ సూపరింటెండెంట్ నర్సింహులు పాల్గొన్నారు.

కర్ణాటక పోలీసులకు చిక్కిన హత్య కేసు నిందితుడు



ప్రధాన నిందితుడు అంకుర్ రాణా(ఫైల్)

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): రియల్‌వ్యాపారి రమేష్‌కుమార్ హత్యకేసు కస్టడీ నుంచి తప్పించుకున్న ప్రధాన నిందితుడు అంకుర్‌రాణా ఎట్టకేలకు కర్ణాటక పోలీసులకు చిక్కాడు. గతనెల 4వ తేదీన రమేష్‌కుమార్‌ను ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్ పరిధి హెచ్‌పీసీఎల్ సమీపంలో హత్యచేసి కర్ణాటక, కొడుగు జిల్లా, సొంటికుప్పలోని ఓ కాఫీ తోటలో కాల్చారు. విషయం తెలుసుకున్న పోలీసులు సీసీపుటేజీల ఆధారంగా నిందితులు నిహారిక, అంకుర్ రాణా, నిఖిల్‌రెడ్డిలను అదేనెల 8వ తేదీన అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. న్యాయస్థానం అనుమతితో కర్ణాటక పోలీసులు ఎస్కార్ట్ వాహనంలో రెండురోజుల కోసం సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేయడానికి గతనెల 28వ తేదీన పోచారం పోలీసుసేష్టన్‌కు నిహారికతో పాటు అంకుర్ రాణాలను పోచారం పోలీసుస్టేషన్‌కు తీసుకొచ్చారు. అనంతరం హత్య జరిగిన ప్రదేశానికి తీసుకొచ్చి వివరాలు సేకరించారు. అక్కడి నుంచి రమేష్ కుమార్ సంస్కృతి టౌన్‌షిప్ ప్లాట్‌కు తీసుకొచ్చి అక్కడ సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేశారు. రాత్రి కావడంతో చౌదరిగూడ, విజయపూరి కాలనిలోని బృందావన్‌లో లాడ్జీలో భోజనం చేసి అక్కడే బసచేశారు. మరుసటి రోజు అంకుర్ రాణా పోలీసుల కళ్లుగప్పి కానిస్టేబుల్ ఫోన్ తీసుకొని లాడ్జి నుంచి తప్పించుకొని పారిపోయాడు. అక్కడి నుంచి రాణా సికింద్రాబాద్‌కు చేరుకొని రైల్లో హర్యానాకు వెళ్లాడు. కర్ణాటక పోలీసులు పోచారం ఐటీసీ పోలీసు స్టేషన్‌లో అంకుర్‌రాణా తప్పించుకున్నాడని ఫిర్యాదు చేశారు. కర్ణాటక, పోచారం పోలీసులు ఆరు బృందాలుగా ఎర్పడి ఐదు రాష్ట్రాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. చివరికి రాణాను రాజస్థాన్‌లోని కోట ప్రాంతంలో ఈనెల 6వ తేదీన కర్ణాటక పోలీసులకు దొరికాడు. మరుసటి రోజు రాణాను న్యాయస్థానంలో హాజరుపరిచారు. రాణా దొరికిన విషయాన్ని కొడుగు సీఐ మహదేవ్ శుక్రవారం సమాచారం ఇచ్చినట్లు పోచారం ఐటీసీ సీఐ రాజువర్మకు తెలిపాడు. రమేష్ కుమార్ హత్య కేసు త్వరలో ఘట్‌కేసర్ పోలీసుస్టేషన్‌కు బదిలీచేసే అవకాశం ఉన్నట్లు చెప్పారు.

20 కిలోల క్లోరల్‌హైడ్రేట్ పట్టివేత



క్లోరల్ హైడ్రేట్ కెమికల్‌ను తరలిస్తూ పట్టుబడిన నిందితులు

కొడంగల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): కల్తీకల్లు తయారీకి ఉపయోగించే 20 కేజీల క్లోరల్ హైడ్రేట్‌ను టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నట్లు ఎస్పీ నారాయణరెడ్డి తెలిపారు. బషీరాబాద్ మండలానికి చెందిన అంబర్‌పేట్ శ్రీకాంత్‌గౌడ్ కల్తీకల్లు తయారీకి ఉపయోగించే పది కిల్లో క్లోరల్ హైడ్రేట్‌ను కర్ణాటక నుంచి తీసుకొస్తున్నారు. గురువారం రాత్రి కొడంగల్ అంబేడ్కర్ చౌరస్తాలో జిల్లా టాస్క్‌ఫోర్స్ కొడంగల్ పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ క్రమంలో స్విఫ్ట్ కారును తనిఖీ చేయగా 10కిలోల క్లోరల్ హైడ్రేట్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని విచారించగా కర్ణాటక రాష్ట్రం చించోలికి చెందిన మేఘనాథ్ గౌడ్ దగ్గర కొనుగోలు చేసినట్లు తెలిపారు. దీంతో మేఘనాథ్‌గౌడ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా అతడు చితాపూర్‌కు చెందిన ఉష్షయ్యగౌడ్ దగ్గర కొనుగోలు చేసినట్లు తెలిపారు. దీంతో మేఘనాథ్‌గౌడ్ దగ్గరి నుంచి 5 కేజీలు, ఉష్షయ్య గౌడ్ దగ్గరి నుంచి 5కేజీలు క్లోరల్ హైడ్రేట్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన క్లోరల్ హైడ్రేట్ విలువ దాదాపు రూ.60వేలు ఉంటుందని ఎస్ఐ జీవీ.సత్యనారాయణ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి నిందితులను శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ.. కల్తీ కల్లు తయారీ, గంజాయి లాంటి మత్తు పదార్థాల వ్యాపారం చేస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.


మేడ్చల్: కృషి ఆశ్రమంలో కేక్ కట్ చేస్తున్న హరివర్ధన్‌రెడ్డి


మూడుచింతలపల్లి: కేక్ కట్ చేస్తున్న నర్సింహులు యాదవ్, జగన్నాథం


కొడంగల్: కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి

ఘనంగా సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు

మేడ్చల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మేడ్చల్‌లోని పలు మండలాల్లో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆయా మండలాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున కేక్‌లు కట్‌చేసి సంబురాలు జరిపారు. మేడ్చల్‌లోని కృషి అనాథ ఆశ్రమంలో జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో చిన్నారుల మధ్య కేక్‌కట్ చేశారు. మూడుచింతలపల్లిలోని వీరారెడ్డి విగ్రహం వద్ద ఏఎంసీ చైర్మన్ నర్సింహులు యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జగన్నాథం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కీసరలో మండల అధ్యక్షుడు కోల కృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రామిడి విజయ్‌రెడ్డి, కీసర గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి రవీందర్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించారు.

కీసర రూరల్: నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్‌కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి, ముప్పు రామారావు, నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్ వైస్‌చైర్మన్లు మేల్లేష్‌యాదవ్, నరేందర్‌రెడ్డి. కౌన్సిలర్లు మాధిరెడ్డి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్, హరిబాబు, నాయకులు రాంరెడ్డి, సురేష్, అశోక్‌గౌడ్, సతీష్‌గౌడ్, సత్యం సాగర్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, యాదగిరిగౌడ్, ముప్పు శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్: కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ అర్ద సుధాకర్‌రెడ్డి పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో మునిసిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్, మాజీచైర్మన్ సత్యనారాయణ, సీనియర్ నాయకులతో కలిసి సీఎం జన్మదిన వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్‌నాయక్, చిగుళ్లపల్లి రమేష్, రాంచందర్ రెడ్డి, ముత్తహార్ షరీఫ్, మురళి పాల్గొన్నారు. అదేవిధంగా సీఎం జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల నాయకులు రాజశేఖర్, ఎర్రవల్లి జాఫర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.


వికారాబాద్: కేక్ కట్ చేస్తున్న అర్ద సుధాకర్ రెడ్డి


కొడంగల్: సీఎం జన్మదిన వేడుకల్లో ప్రశాంత్, నాయకులు


కీసరలో కేక్ కట్ చేస్తున్న జూపల్లి రవీందర్

కొడంగల్: సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కొడంగల్‌లో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. కొడంగల్‌లోని సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి ఎండీ.యూసుఫ్, కృష్ణంరాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నయీమ్ పాల్గొన్నారు. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఆవరణలో మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. అన్నదానం ఏర్పాటుచేశారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పండ్లు పంపిణీ చేశారు.

బొంరాస్‌పేట్: సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం సాయంత్రం కేక్‌కట్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, కాంగ్రెస్ మండల నాయకులు నర్సింహులుగౌడ్, రాంచంద్రారెడ్డి, మల్లికార్జున్, నర్సింహులు నాయుడు, హాజీమలాంగ్ బాబా, రవిగౌడ్, కృష్ణ, పెద్దహన్మయ్య పాల్గొన్నారు.

ధారూరు: సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ధారూరులోని కేజీబీవీ విద్యార్థినుల మధ్య ఘనంగా నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి మాస్కులు ధరించిన విద్యార్థినులతో కలిసి కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి పి.రఘువీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మాన్‌సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పి.రాములు పాల్గొన్నారు.

మర్పల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సురేశ్, రాములుయాదవ్, రవీందర్, రామేశ్వర్, కలిమొద్దీన్, ప్రభాకర్, నాగేశ్, సురేశ్, నర్సింహులుయాదవ్, మల్లేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి: సీఎం రేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం నగరంలోని సీఎం నివాసంలో పరిగి ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు టి.రామ్మోహన్‌రెడ్డి కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్‌రెడ్డికి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి బర్త్‌డే విషెస్ తెలిపారు. శుక్రవారం పరిగిలోని ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి నివాసంలో కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం పరిగి ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీ ఉపాధ్యక్షుడు ఎం.లాల్‌కృష్ణప్రసాద్, హన్మంత్ ముదిరాజ్, కృష్ణ, తావుర్యానాయక్ పాల్గొన్నారు.


మేడ్చల్: సీఎం మూసీ పరీవాహక ప్రాంత పర్యటనలో సుధీర్‌రెడ్డి, శరత్‌చంద్రారెడ్డి, నాయకులు

నవాబుపేట: సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, సామ వెంకట్‌రెడ్డి, ప్రసాద్ పాల్గొన్నారు.

మోమిన్‌పేట్: సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని చంద్రాయన్‌పల్లిలో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కస్తూర్బాగాంధీ విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేయించి సీఎంకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మన్నె శంకర్‌యాదవ్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.


ధారూరు: కేజీబీవీలో కేక్‌కట్ చేయిస్తున్న రఘువీరా రెడ్డి


మర్పల్లి: సీఎం జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు


బొంరాస్‌పేట్: సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు

న్యూస్ బాక్స్

అంబులెన్స్‌లో ప్రసవం


అంబులెన్స్‌లో క్షేమంగా తల్లీబిడ్డ

బషీరాబాద్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రానికి చెందిన జైనాబాయికి పురిటి నొప్పులు రావడంతో 108కు కాల్‌చేశారు. అక్కడకు చేరుకున్న సిబ్బంది తాండూరు జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లే క్రమంలో గ్రామ సమీపంలోకి రాగానే పురిటి నొప్పులు అధికమయ్యాయి. తప్పనిసరి పరిస్థితుల్లో డాక్టర్ స్మిత సూచనలను పాటిస్తూ ఈఎంటీ హరీశ్ డెలివరీని విజయవంతం చేశారు. జైనాబాయి పండంటి పాపకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డా క్షేమంగా ఉన్నారని సిబ్బంది తెలిపారు.

శ్రీ చైతన్యలో సంబురాలు


అభినందనలు తెలుపుతున్న ప్రిన్సిపల్, అధ్యాపకులు

తాండూరు, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): శ్రీ చైతన్య విద్యార్థులు 600 గణిత సూత్రాలను ఏకకాలంలో పాటించి ప్రపంచ రికార్డును నెలకొల్పిన సందర్భంగా తాండూరు శ్రీ చైతన్య బ్రాంచ్‌లో శుక్రవారం సంబురాలు నిర్వహించారు. వరల్డ్ బుక్‌ఆఫ్ రికార్డ్సు, యూకే వారి సమక్షంలో 3 నుంచి 10 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న విద్యార్థుల అసాధారణ ప్రతిభతో ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. రెండోసారి విద్యార్థులు ప్రతిభ సాధించిన సందర్భంగా తాండూరు బ్రాంచ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

పరిగి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలని డీసీఎంఎస్ పరిగి బ్రాంచ్ మేనేజర్ డి.వెంకటయ్య కోరారు. మండలంలోని రంగంపల్లి, గడిసింగాపూర్‌లలో శుక్రవారం వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.వెంకట్‌రాంలు పాల్గొన్నారు.

దౌల్తాబాద్: మండలంలోని దేవరఫస్లాబాద్‌లో సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రాములు, నర్సింహులు, రామ్‌రెడ్డి, సోమయ్య, పాండునాయక్, మంజులాల్‌నాయక్ పాల్గొన్నారు.

బొంరాస్‌పేట్: తెలంగాణలో సన్న ధాన్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.500 బోనస్ అందిస్తున్నట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ తెలిపారు. మండలంలోని కొత్తూర్, వడిచర్ల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్సింహులుగౌడ్, వెంకట్రాములుగౌడ్, మల్లికార్జున్, భీమ్‌రెడ్డి, భీమ్‌రావు, నారాయణగౌడ్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అసైన్డ్ భూమిలో మట్టి తవ్వకాల నిలిపివేత

మోమిన్‌పేట్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చీమలదరిలో ఐఆర్ సంస్థకు చెందిన కంపెనీ వారు 55 ఎకరాల్లో వెంచర్ నిర్మాణానికి అసైన్డ్ భూమిలో గుట్టను తవ్వుతుండగా అధికారులు అడ్డుకున్నారు. ఆర్ఐ గోవర్ధన్ తవ్వకాలు జరుపుతున్న జేసీబీని సీజ్ చేశారు.

పాల వెల్లువ!

(5వ పేజీ తరువాయి)

డెయిరీల ద్వారా 60 వేల లీటర్ల వరకు సేకరణ జరుగుతోంది. ఇలా నెలకు రూ.12 కోట్ల వరకు వ్యాపారం జరుగుతోంది. పాల ద్వారా ఆదాయంతో సాగుకు పెట్టుబడికి ఉపయోగపడుతుందని రైతులు చెబుతున్నారు.

ఏటేటా పెరుగుతున్న ఉత్పత్తి

పాలకు మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంది. పరిగి ప్రాంతంలో ఏటేటా పాల ఉత్పత్తి పెరుగుతోంది. పరిగి మండలం చిట్యాల్, సుల్తాన్‌పూర్, నస్కల్, రూప్‌ఖాన్‌పేట్, రాపోల్, నారాయణపూర్, రాఘవాపూర్, రంగంపల్లి, గడిసింగాపూర్, తొండపల్లి, దోమ మండలం దోమ, పాలేపల్లి, గుడూరు, శివారెడ్డిపల్లి, బొంపల్లి, గుండాల్, బొంపల్లితండా, పూడూరు మండలం కంకల్, పెద్దఉమ్మెంతాల్, రేగడిమామిడిపల్లి, మంచన్‌పల్లి, సోమన్‌గుర్తి పుడుగుర్తి, చన్‌గోముల్, కులకచర్ల మండలం కులకచర్ల, తీర్మాలాపూర్, బొంరెడ్డిపల్లి, మందిపాల్, కామునిపల్లి తదితర గ్రామాల్లో రైతులు పాడిపై ఎక్కువగా ఆధారపడ్డారు. గేదెపాలు నాణ్యతను బట్టి లీటరుకు రూ.60 నుంచి రూ.80ల వరకు చెల్లిస్తున్నారు. డెయిరీలకు కాకుండా పట్టణాల్లో కూడా రైతులు పాలను విక్రయించి లాభాలు పొందుతున్నారు.

నెలకు రూ.60 వేలు సంపాదిస్తున్నా



వ్యవసాయంతో పాటు 15 గేదెలను పోషిస్తున్నా. వీటి ద్వారా రోజుకు 50 లీటర్ల పాలను ఉత్పత్తి చేస్తున్నాం. పాలకు నెలకు రూ.80 వేల వరకు వస్తుంది. దాణాకు పెద్దగా ఖర్చుపెట్టను. గేదెలను పొలాల్లోనే మేపుతాను. నెలకు రూ.15 వేల వరకు దాణా, ఇతర ఖర్చులు పోను నెలకు రూ.60 వేల వరకు సంపాదిస్తున్నా.

-పాతుగంటి శ్రీనివాస్, సయ్యద్‌పల్లి

నిత్యం 18 వేల లీటర్ల సేకరణ



పరిగిలో అత్యధికంగా మస్కతి డైయిరీ పాలను సేకరిస్తుంది. నిత్యం 18 వేల లీటర్లకుపైగా సేకరణ జరుగుతోంది. పాడి రైతులకు మా సంస్థ అన్ని రకాలుగా ప్రోత్సహకాలు అందిస్తోంది. రాయితీపై దాణాను సరఫరా చేస్తున్నాం. ఏటేటా పాల సేకరణ ఇక్కడ పెరుగుతోంది. పదిహేను రోజులకు ఒకసారి జాప్యం లేకుండా పాల డబ్బులు చెల్లిస్తున్నాం.

-బస్వరాజ్, మస్కతి డెయిరీ మేనేజర్

కులగణనకు సహకరించాలి

యాలాల , నవంబరు 8 (ఆంధ్రజ్యోతి) : కులగణన సర్వేకు అందరూ సహకరించాలని కో-ఆప్షన్ల సంఘం జిల్లా అధ్యక్షుడు అక్బర్‌బాబా సూచించారు. మండల కేంద్రంలో కులగణన సర్వే స్టిక్కర్లను శుక్రవారం అక్బర్‌బాబా, ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాపోల్ నాగయ్యతో కలిసి గ్రామస్తులకు ఇంటింటికి వెళ్లి అందజేశారు.

మోమిన్‌పేట్: ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వేను ఎన్యూమరేటర్‌లు పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీవో విజయలక్ష్మీ సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఇంటింటి సర్వేను ఆమె పరిశీలించారు.

వికారాబాద్: ప్రభుత్వ కులగణన సర్వేలో వీరశైవ లింగాయత్ సభ్యులు సర్వే సిబ్బందికి సహకరించి తమ కులాన్ని వీరశైవ లింగాయత్‌గా 115 కోడ్ నంబరుతో నమోదు చేసుకోవాలని వీరశైవ సమాజం అధ్యక్షుడు కోశికి విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఓటు నమోదు చేసుకోవాలి

కొడంగల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీహెచ్‌ఎస్ బాలుర, బాలికల పాఠశాలలో విద్యార్థులకు ఓటు హక్కుపై తహసీల్దార్ విజయ్‌కుమార్ అవగాహన కల్పించారు. శని, ఆదివారాల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక ఓటరు నమోదు దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. యువతీ యువకులు వినియోగించుకోవాలన్నారు.

ధారూరు: మండల పరిధిలో ఈనెల 9, 10 తేదీల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఓటు నమోదు చేయనున్నట్లు తహసీల్దార్ సాజిదాబేగం ఓ ప్రకటనలో తెలిపారు.

సంక్షిప్తంగా..

రావల్‌కోల్‌లో ఉచిత వైద్య శిబిరం

మేడ్చల్ టౌన్: మండలంలోని ఘనాపూర్ మెడిసిటీ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో రావల్‌కోల్‌లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శస్త్ర చికిత్స అవసరమున్న 32మందిని ఆస్పత్రికి రెఫర్ చేసినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ అంతరాయం

మేడ్చల్ టౌన్: రాజబొల్లారం, అత్వేల్లి 33/11 సబ్‌స్టేషన్ పరిధిలో చేపడుతున్న మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా పారిశుధ్య పనులు

తాండూరు: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తాండూరులో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారని సామాజికవేత్త రాజ్‌గోపాల్ సార్డా ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తాండూరులో చెత్త సేకరణ చేయడం లేదని, ప్లాస్టిక్‌తో కూడిన చెత్తను పురవీధుల్లో, డంపింగ్ యార్డుల్లో దహనం చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కమిషనర్‌కు తాండూరు సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లీగల్ నోటీసులు ఇచ్చామని, చెన్నై గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టులోనూ ఈ విషయంలో కేసు వేసినట్లు తెలిపారు.

బీరప్ప ఆలయ నిర్మాణానికి భూమిపూజ

తాండూరు రూరల్: తాండూరు-హైదరాబాద్ రోడ్డు మార్గంలో ప్రభుత్వం కేటాయించిన స్థలంలో బీరప్పస్వామి ఆలయ నిర్మాణానికి కురుమ సంఘం నాయకులు శుక్రవారం భూమిపూజ చేశారు. దేవాలయ నిర్మాణానికి రూ.1లక్ష విరాళం అందించిన బిజ్జారం కిష్టప్ప దంపతుల చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

డ్రైనేజీ పనులు ప్రారంభం

పరిగి: మునిసిపల్ పరిధిలోని నాల్గవ వార్డులో రూ.5లక్షలతో అండర్ డ్రైనేజీ పనులను మునిసిపల్ చైర్మన్ ఎం.అశోక్ స్థానిక కౌన్సిలర్ వారాల రవీంద్రతో కలిసి శుక్రవారం ప్రారంభించారు.

పోస్టర్ ఆవిష్కరణ

వికారాబాద్: ఈ నెల 10న ఆదిలాబాద్‌లో జరిగే టీయూటీఎఫ్ రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి సత్యనారాయణరెడ్డి, సుదర్శన్‌లు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. నాయకులు సమియొద్దీన్, వీరయ్య, అనిల్, శ్రీనివాస్, బాబు, బందయ్య, విష్ణువర్ధన్, మహిపాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

షీటీమ్ విధులపై అవగాహన

వికారాబాద్: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులకు ఎస్ఐ సత్యనారాయణ రాజు శుక్రవారం షీటీమ్ విధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హన్మంత్‌రావు, కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

విత్తనాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి

వికారాబాద్: రైతులు వాడే విత్తనాలు నాణ్యత కలిగినవేనా అన్న దానిపై పరిశీలించి విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి రసీదు తీసుకోవాలని జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి డీబీ.శీతల్ అన్నారు. మదన్‌పల్లిలో శుక్రవారం న్యాయ సేవ సంస్థ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, ఎస్ఐ అనిత, లీగల్ ఎయిడ్ న్యాయవాదులు వెంకటేశ్, రాములు పాల్గొన్నారు.

శుభకార్యాల్లో పాల్గొన్న తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్: వివిధ గ్రామాల్లో శుక్రవారం జరిగిన శుభ కార్యాల్లో కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు. మాజీ సర్పంచ్ కోపూరి జయమ్మ గృహ ప్రవేశానికి ఆయన హాజరై సంతోష్, వీరేశంకు శుభాకాంక్షలు తెలిపారు. కొడంగల్‌లో జరిగిన బురాన్‌పూర్‌కు చెందిన గడిసింగపూర్ భీమయ్య కూతురు, కిష్టాపూర్‌కు చెందిన సూర్యప్రకాశ్ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట రాజేశ్‌రెడ్డి, జయకృష్ణ, నర్సింహులు ఉన్నారు.

దళారులను నియంత్రించాలి

తాండూరు: వడ్లు, పత్తి కోనుగోళ్లలో దళారులను నియంత్రించాలని రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పద్మ అన్నారు. తాండూరులో శుక్రవారం రైతు సంఘం కౌన్సిల్ జిల్లా సమావేశంలో మాట్లాడారు. ఎస్‌కేఎం కార్మిక సంఘాల వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 18న జరగనున్న రాష్ట్ర స్థాయి రైతు సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి సి. సురేష్ పాల్గొన్నారు.

జాతరలో వాహనాల పార్కింగ్‌కు నేడు వేలం

ధారూరు: ఈ నెల 12 నుంచి 17 వరకు నిర్వహించనున్న ధారూరు మెథడిస్టు జాతరకు వచ్చే వాహనాల పార్కింగ్‌ను దోర్నాల్ పంచాయతీ ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసినట్లు పంచాయతీ కార్యదిర్శి స్వాతి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం (నేడు) వాహనాల పార్కింగ్ బహిరంగ వేలం నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు.

వైభవంగా అయ్యప్ప మహాపడిపూజ

మోమిన్‌పేట్: ఎన్కతలలో శంకర్‌భారత్ మహారాజ్ ఆశ్రమం శుక్రవారం అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. శనీశ్వర ఆలయంలో అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని స్వాములు వైభవంగా నిర్వహించారు.

కులకచర్ల: మండలంలోని పాంబండ శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో కులకచర్ల అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో పాలమూర్ ఈశ్వర్ గురుస్వామి భక్తులకు శుక్రవారం అయ్యప్పస్వామి మాలధారణ చేశారు.

దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

వికారాబాద్: బంట్వారం మండల పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా పని చేస్తున్న ప్రీతంపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల నందకుమార్ డిమాండ్ చేశారు.

క్రైం కార్నర్

మద్యానికి డబ్బులివ్వలేదని హత్యాయత్నం

పరిగి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మద్యం సేవించడానికి డబ్బులు ఇవ్వలేదని ఓ వ్యక్తి సొంత బావపై హత్యాయత్నం చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. పరిగి మునిసిపల్ పరిధిలోని గంగపుత్రకాలనీకి చెందిన అనెం నర్సింహులు తాగుడుకు బానిసయ్యాడు. నర్సింహులు నిత్యం తన సొంతచెల్లెలు విజయలక్ష్మి, బావ శ్రీనివాస్‌లను డబ్బులు ఇవ్వాలని తరచూ వేధింపులకు గురిచేసేవాడు. గురువారం రాత్రి కూడా నర్సింహులు డబ్బులు ఇవ్వాలని అడిగితే బావ శ్రీనివాస్ ఇవ్వలేదు. దీంతో నర్సింహులు మద్యం మత్తులో ఎరుకల కత్తితో శ్రీనివాస్‌ను పొడిచాడు. దీంతో శ్రీనివాస్‌కు తీవ్రగాయాలయ్యాయి. విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు నర్సింహులును అరెస్ట్‌చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పరిగి, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): పురుగుల మందు తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి శుక్రవారం మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని రాపోల్ గ్రామానికి చెందిన ఎర్రకుర్మ శేఖర్‌కు, చిట్యాల్ గ్రామానికి చెందిన శిరీషతో గత తొమ్మిదేళ్ల కిందట వివాహమైంది. వీరికి పిల్లలు లేరు. కొంతకాలం నుంచి భార్యభర్తల మధ్య మనస్పర్థలు రావడంతో తరచూ గొడవలు పడేవారు. దీంతో శిరీష కొన్ని నెలల క్రితం భర్త వదిలి తల్లిగారి గ్రామమైన చిట్యాల్‌కు వెళ్లింది. అప్పటి నుంచి ఒంటరిగా ఉంటున్న శేఖర్ మద్యానికి బానిసయ్యాడు. ఈనెల 5న ఇంట్లో పురుగుల మందు తాగడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో శేఖర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి అన్న రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

చోరీ కేసుల్లో నిందితుల అరెస్ట్

తాండూరు రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అల్లాపూర్ గ్రామ గేటు సమీపంలోని అస్మిత మోటారు వైడింగ్ వర్క్ షాపులో సెప్టెంబరు 30వ తేదీన చోరీ జరిగిన విషయం తెలిసిందే. బాధితుడు అవుసుల కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఇద్దరు నిందితులు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన అస్లాం, సాబేర్‌లను అరెస్టు చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. మరో నలుగురు ఫేరోజ్, షాదుల్లా, షేక్ జబ్బు, క్యూమ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. చోరీ జరిగిన తీరును వివరిస్తూ మొత్తం ఆరుగురు కలిసి నెంబర్‌లేని ఓ డీసీఎంతో తాండూరులో దొంగతనం చేసేందుకు రెక్కీ నిర్వహించారని తెలిపారు. అల్లాపూర్ గేటు వద్ద ఉన్న మోటారు వైడింగ్ దుకాణం షటర్ తాళాలు పగలగొట్టి అందులో ఉన్న సామగ్రిని దొంగలించారని తెలిపారు. ఆ సామగ్రిని అమ్మగా రూ.50వేలు నగదు వచ్చినట్లు చెప్పారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితులను అరెస్టు చేశామని ఎస్ఐ వివరించారు. అదేవిధంగా బైక్‌చోరీలకు పాల్పడుతున్న నిందితున్ని కరన్‌కోట్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ విఠల్‌రెడ్డి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఓగీపూర్ గ్రామానికి చెందిన చౌవాన్ రవి తన బైక్‌ను గురువారం ఇంటి వద్ద పార్కింగ్ చేయగా ఉదయం చూసేసరికి బైక్ కనిపించలేదు. దీంతో కరన్‌కోట్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కరన్‌కోట్ గ్రామానికి చెందిన కాశప్ప శుక్రవారం కరన్‌కోట్ నుంచి తాండూరుకు బైక్‌పై వస్తున్నాడు. అతడిని విచారించగా బైక్ చోరీ చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. గతంలోనూ కాశప్పపై బైక్ చోరీ కేసులు నమోదైనా అతడిలో మార్పు కనిపించలేదని తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగిపై దాడి.. ఇద్దరిపై కేసు

బంట్వారం, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఓ ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు బంట్వారం ఎస్ఐ మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండల పరిషత్ కార్యాలయంలో ప్రీతం టైపిస్టుగా విధులు నిర్వహిస్తున్నాడు. మండల కేంద్రంలో గురువారం సాయంత్రం ఆర్ఎంపీ వైద్యుడు రాజశేఖర్ తనకు గ్యాస్ సబ్సిడీ విషయమై మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లాడు. అక్కడ టైపిస్టు ప్రీతంను గ్యాస్ సబ్సిడీ విషయంలో పొంతనలేని మాటలు అడిగారు. అయితే సరైన పత్రాలు తీసుకురావాలని ప్రీతం చెప్పాడు. ఇందుకు నిరాకరించిన తనను కార్యాలయం చుట్టూ తిప్పుంచుకుంటున్నారని ఆగ్రహించాడు. అనంతరం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ప్రవీణ్‌తో వచ్చి టైపిస్ట్ ప్రీతంపై ఇరువురు దాడి చేశారని ప్రీతం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

సారా తయారు చేస్తున్న నలుగురు బైండోవర్

యాలాల, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): బాణాపూర్ గ్రామానికి చెందిన రవికుమార్, జ్యోతిబాయి, మోతిబాయి, నేనావత్ సక్ర్యానాయక్‌లు గ్రామంలో సారా తయారు చేస్తుండగా, ఎక్సైజ్ అధికారులు వారిని శుక్రవారం పట్టుకున్నారు. తహసీల్దార్ అంజయ్య ఎదుట బైండోవర్ చేశారు. ఇంకోసారి నాటుసారా తయారు చేస్తే రూ.2లక్షల జరిమానా విధిస్తామని తహసీల్దార్ హెచ్చరించారు.

పేకాడుతున్న ఐదుగురి అరెస్ట్

నవాబుపేట, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై అరుణ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. నవాబుపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో శుక్రవారం పోలీసులతో కలిసి గ్రామ సమీపంలోని పేకాట స్థావరంపై దాడి చేయగా ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి దగ్గరి నుంచి రూ.8890 నగదు, 5 సెల్‌ఫోన్‌లు, 2 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

వేర్వేరు ఇళ్లలో చోరీ

ఘట్‌కేసర్ రూరల్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ఇళ్లలో చోరీ జరిగిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎన్‌ఎఫ్‌సీ నగర్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. ఎన్‌ఎఫ్‌సీనగర్ లక్ష్మిగణపతి కాలనీకి చెందిన మేకల రమేష్ ఈనెల 6వ తేదీన ఘట్‌కేసర్‌లోని తన బంధువుల ఇంటికి కుటుంబ సభ్యులతో కలిసివచ్చాడు. తిరిగి శుక్రవారం ఇంటికి వచ్చి చూసేసరికి ఇంటితాళం పగులగొట్టి ఉంది. లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని వస్తువులన్నీ చిందరవందరగా పడిఉన్నాయి. బీరువాలోని బంగారు గొలుసు, రెండు ఉంగరాలు కలిపి తులంన్నర బంగారం, 30తులాల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. దీంతో పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు పరిసరాలను పరిశీలించి ఆధారాలు సేకరించారు. అదేవిధంగా ఎన్‌ఎఫ్‌సీనగర్ బీ1 కాలనీలో నివాసముంటున్న బ్రహ్మతేజ ఈనెల 6వ తేదీన కుటుంబ సభ్యులతో కలిసి ఊరికి వెళ్లి శుక్రవారం తిరిగి వచ్చాడు. ఇంటి తలుపులు తీసి ఉండటంతో లోపలికి వెళ్లిచూడగా బీరువాలోని ఆరు తులాల బంగారు ఆభరణాలు, వెండి వినాయకుడి విగ్రహం, రూ.20వేల నగదు కనిపించలేదు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఏ హోదాలో రోడ్డు పనులను ప్రారంభించారు?


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

ఘట్‌కేసర్, నవంబరు 8 (ఆంధ్రజ్యోతి): అన్నోజిగూడలో వజ్రేష్ యాదవ్ బీటీ రోడ్డు పనులను ఏ హోదాలో ప్రారంభించారో చెప్పాలని పోచారం మున్సిపాలిటీ బీఆర్‌ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, సీనియర్ నాయకులు బద్దం జగన్ మోహన్‌రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, నాయకులు డిమాండ్ చేశారు. పోచారంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. వజ్రేష్‌యాదవ్ దిగజారుడు రాజకీయాలను మానుకోవాలని హితువు పలికారు. అధికారిక కార్యక్రమాల్లో వేలుపెడితే ఊరుకునేది లేదన్నారు. పదేళ్ల పాటు ప్రతిపక్షంలో కూర్చున్న కాంగ్రెస్ నాయకులు ప్రోటోకాల్ మరిచారా? అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో బెజ్జంకి హరిప్రసాదరావు, అక్రంఅలీ, నర్సింహ, బుచ్చిరెడ్డి, ప్రశాంత్, చక్రపాణి, గోపాల్ ఉన్నారు.